నిర్వాసితులకు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

ఎన్‌డిసి గీతాంజలి

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

నిర్వాసితులకు మౌలిక సదుపాయాల కల్పనకు అన్ని విధాలా కృషి చేస్తున్నట్లు కొవ్వూరు ఎన్‌డిసి గీతాంజలి అన్నారు. మండలంలోని రాచన్నగూడెం, పూలికపాడు గ్రామాల్లో సిరివాక, తెల్లవరం నిర్వాసిత కాలనీలకు కేటాయించిన శ్మశాన వాటిక స్థలాలను మంగళవారం క్షేత్రస్థాయిలో ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా గీతాంజలి మాట్లాడుతూ పునరావాస కేంద్రాలకు తరలొచ్చిన ప్రతి నిర్వాసితునికి అన్ని సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాసితులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిటి సందీప్, ఆర్ఐ రమేష్, విఆర్‌ఒలు తిరుపతమ్మ, రహీమ్, సుబ్బారావు పాల్గొన్నారు.

ధాన్యం.. వర్రీ..!

ఇప్పటి వరకూ సగం ధాన్యమే కొనుగోలు
మాసూళ్లు పూర్తయినా కళ్లాల్లోనే పంట
తేమ శాతం పేరుతో మిల్లర్లు ముప్పతిప్పలు
సొమ్ము జమపై రైతుల్లో టెన్షన్
ఏలూరు జిల్లాలో ఇప్పటి వరకూ
రూ.94 కోట్లు జమ

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు వరి రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఖరీఫ్ మాసూళ్లు పూర్తయినా పండిన పంట ఇంకా సగం కళ్లాల్లోనే ఉంది. రెండు జిల్లాల్లోనూ ఇప్పటి వరకూ నిర్దేశించిన లక్ష్యంలో 60 శాతానికిలోపే ధాన్యం కొనుగోలు జరిగినట్లు లెక్కలు చెబుతున్నాయి. దాదాపుగా ఇంకా సగం ధాన్యం కళ్లాల్లోనే ఉంది. తేమపేరుతో మిల్లర్లు పెడుతున్న ఇబ్బందులతో రైతులు విసిగివేసారిపోతున్నారు. దీంతో ధాన్యం రైతులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారు. ఖరీఫ్‌లో రెండు జిల్లావ్యాప్తంగా దాదాపు 4.50 లక్షల ఎకరాల్లో రైతులు వరిసాగు చేశారు. ఖరీఫ్ మాసూళ్లు ప్రారంభమైనప్పటి నుంచి ధాన్యం అమ్ముకునేందుకు రైతుల ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. సంచులు దొరకక, లారీలు లేక, జట్టు అందుబాటులో లేక, యాప్‌లు పని చేయక రోజుకో సమస్య అన్నట్లు పరిస్థితి తయారైంది. ఖరీఫ్ మాసూళ్లు మొదలై దాదాపు 25 రోజులు దాటిపోయింది. ఏలూరు జిల్లాలో 3.80 లక్షల టన్నుల కొనుగోలు లక్ష్యమవ్వగా ఇప్పటి వరకూ 2.05 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగింది. పశ్చిమగోదావరి జిల్లాలో 3.42 లక్షల టన్నుల ధాన్యం లక్ష్యం కాగా 60 శాతంలోపు ధాన్యం కొనుగోలు జరిగినట్లు లెక్కలు చెబుతున్నాయి. రెండు జిల్లాల్లోనూ దాదాపు ఇంకా సగం ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంది. ఇప్పటికీ వేగంగా ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదు. ధాన్యం విక్రయించేందుకు అన్నదాత పడుతున్న అవస్థలు ఇప్పటికీ తీరలేదు.

తేమ పేరుతో మిల్లర్లు ముప్పతిప్పలు

ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం నూతన విధానం ప్రవేశపెట్టింది. ఈ విధానం చాలా బాగుందంటూ అధికారులు చెబుతున్న గొప్పలకు.. క్షేత్రస్థాయి పరిస్థితులకు సంబంధం లేదు. ధాన్యం ఆరబెట్టిన తర్వాత రైతుభరోసా కేంద్రం సిబ్బంది వచ్చి తేమశాతం పరిశీలిస్తున్నారు. 17 శాతానికి తక్కువగానే ఉందని నిర్ధారించి ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. ధాన్యం లారీలో లోడు చేసి మిల్లు వద్దకు వెళ్లాక తేమశాతం ఎక్కువగా ఉందని మిల్లర్లు తిప్పి పంపుతున్నారు. లేకపోతే లారీలో అక్కడే నిలిపివేస్తున్నారు. దీంతో రైతులు వ్యవసాయ, పౌరసరఫరాల శాఖాధికారుల వద్దకు పరుగులు తీయాల్సి వస్తోంది. చివరికి మిల్లర్లు నిర్దేశించిన తేమశాతం ప్రకారం ధర తగ్గించడం వంటివి చేసిన తర్వాతే ధాన్యం తీసుకుంటున్నారు. ఇప్పటికీ రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో తేమశాతం ఒకటి. అదేవిధంగా ఇక్కడ వేబ్రిడ్జిపై తూకం సరిపోయినా మిల్లుకు వెళ్లిన తర్వాత తూకం తగ్గిందని రైతుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులతో రైతులు సతమతమవుతుండగా నూతన విధానం చాలా బాగుందని రైతులు చెబుతున్నారు. నూతన విధానంలో రైతులకు పూర్తిస్థాయిలో ధర అందుతుందని గొప్పలు చెబుతున్నా గతంలోకంటే అదనంగా జట్టు బిల్లు, తూకంలో కోత, తేమశాతం పేరుతో కోత, లారీలకు ఇచ్చే మామూళ్లు అన్నీ చూస్తే రైతులు చాలా నష్టపోతున్నారు. నూతన విధానంపై రైతుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నా అధికారులు మాత్రం అంతా భేష్ అంటున్న తీరు విస్మయం కల్గిస్తోంది.

ధాన్యం సొమ్ముపై టెన్షన్

ధాన్యం విక్రయించిన 21 రోజుల్లో సొమ్ము జమ చేస్తామని ప్రభుత్వం చెప్పింది. ఇప్పటి వరకూ ఏలూరు జిల్లాలో 43,845 మంది రైతుల నుంచి 2.05 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు జరిగింది. మొత్తం రూ.420 కోట్లు ధాన్యం కొనుగోలు జరగ్గా ఇప్పటి వరకూ జమైన సొమ్ము రూ.94 కోట్లు మాత్రమే. పశ్చిమగోదావరి జిల్లాలోనూ దాదాపుగా ఇదే పరిస్థితి ఉంది. మిగిలిన సొమ్ము సకాలంలో జమవుతుందా.. లేదా అనే టెన్షన్ రైతులను వెంటాడుతోంది. గతంలోనూ తొలుత సొమ్ము వెంటనే జమ చేయడం, తర్వాత నెలలు తరబడి ఇవ్వకపోవడం జరిగింది. ఈసారి అటువంటి పరిస్థితి పునరావృతమవుతుందేమోనని భయం రైతులను వెంటాడుతోంది. త్వరితగతిన సొమ్ము జమ చేయాలని రైతులు కోరుతున్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ఆయిల్‌పామ్ అత్యధిక సాగు మన జిల్లాలోనే

గోద్రేజ్ సమాధాన్ వన్‌స్టాప్ సొల్యూషన్ కేంద్రం ద్వారా రైతులకు మెరుగైన సేవలు

కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ప్రజాశక్తి - చాట్రాయి

రాష్ట్రంలో అత్యధికంగా ఆయిల్‌పామ్ సాగు మన జిల్లాలోనే సాగవుతుందని, అలాగే దేశంలోనే అత్యధిక సాగు మన రాష్ట్రంలోనే ఉందని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. మంగళవారం చాట్రాయిలో గోద్రేజ్ వారి ఆగ్రోవెట్ సమాధాన్ వన్‌స్టాప్ సొల్యూషన్ కేంద్రాన్ని ఆయన గోద్రేజ్ సిఇఒ సౌగత నియోగి కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయిల్‌పామ్ రైతులతో ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని ఆయిల్‌పామ్ ఉత్పత్తి మన రాష్ట్రంలో 2.43 లక్షల హెక్టార్లలో సాగవుతుందని తెలిపారు. దీనిలో ఏలూరు జిల్లాలో 22 మండలాల్లో 48 వేల హెక్టార్లలో ఆయిల్‌పామ్ తోటలు ఉన్నాయన్నారు. రానున్న ఐదు సంవత్సరాల్లో మరో 4,500 హెక్టార్ల విస్తీర్ణంలో ఆయిల్‌పామ్ తోటలు పెంచడానికి ప్రణాళిక రూపొందిస్తున్నారన్నారు. ఆయిల్‌పామ్ పంటకు నీరు ముఖ్యమని, దీనికి డ్రిప్ ఇరిగేషన్ వినియోగించి మొక్క మొదళ్లలో ఫెర్టిలైజర్స్ చల్లితే ఉత్పత్తి ఎక్కువగా వస్తోందన్నారు. గోద్రేజ్ కంపెనీ వారు ఆయిల్‌పామ్ రైతులకు చేరువగా అవసరమైన పురుగుమందులు, ఎరువులు, డ్రిప్ పరికరాలు, వేబ్రిడ్జి, నాలెడ్జి షేరింగ్ సెంటర్ క్యాంపు ఏర్పాటు చేసి కమర్షియల్ కూడా అందించడానికి ముందుకొచ్చి గోద్రేజ్ సమాధాన్ వన్‌స్టాప్ సొల్యూషన్ కేంద్రం ఏర్పాటు చేయడాన్ని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, గోద్రేజ్ సిఇఒ సౌగత నియోగి, ఎపి కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ రాఘవరెడ్డి, మైక్రో ఇరిగేషన్ పీడీ రవికుమార్, జిల్లా ఉద్యానశాఖ అధికారి పాండురంగ, ఐఐఒపి ఆర్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ ఎంవి.ప్రసాద్ మాట్లాడారు. గోద్రేజ్ కంపెనీ వారు సమకూర్చిన ఐదు ఆయిల్‌పామ్ రైతు కుటుంబాలకు పదో తరగతిలో మెరిట్ సాధించిన పిల్లలకు, 10 మంది ఆదర్శ రైతులకు కలెక్టర్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జూనియర్ రైతులకు ఉపయోగపడే డైరీని కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కేంద్రం ప్రాంగణంలో కలెక్టర్, సబ్ కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఉష, ఎంపిటిసి ఎస్‌.ఎస్.శివకుమార్, గోద్రేజ్ సమాధాన్ కేంద్రం సిబ్బంది, ఆయిల్‌పామ్ రైతులు పాల్గొన్నారు.

పేదల భూములకు రక్షణ కల్పించాలి

ప్రజాశక్తి - దెందులూరు రూరల్

పేదలు, వ్యవసాయ కార్మికులు, చిన్న, సన్నకారు రైతుల భూముల సర్వే ఆపాలని, అధికారపార్టీ నాయకుల అక్రమాలను అడ్డుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం సానిగూడెం రెవెన్యూ పరిధిలోని పేద రైతుల భూములను పరిశీలించినారు. అనంతరం తహాశీల్దార్ నాంచారయ్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ అధికార పార్టీ నేతల ఒత్తిడికి ఇరిగేషన్, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు కలిసి పేద రైతులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. గంగన్నగూడెం ప్రజల ఓట్లతో గెలిచిన అధికార పార్టీ నాయకులు పేదలు సాగు చేసుకుంటున్న కొబ్బరి, పామాయిల్ తోటలను నాశనం చేసే విధంగా చర్యలు చేపడుతున్నారని విమర్శించారు. పామాయిల్ చెట్లు తీసివేసి అక్కడ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికార పార్టీ నాయకులు చెప్పడంతో అధికారులు అమలు చేయడం సిగ్గుచేటు అన్నారు. పేదల పక్షాన మాట్లాడాల్సిన అధికారులు రాజకీయ నేతల అడుగులకు మడుగులు వత్తుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా, హైకోర్టు ఆదేశాలను తుంగలో తొక్కి అధికార పార్టీ నాయకుల మాటలు వింటున్న పంచాయతీరాజ్‌శాఖ, ఇరిగేషన్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఇరిగేషన్ కాలువకు ఒకవైపు రోడ్డు నిర్మాణం ఉండగా మరోవైపు ఉన్న పామాయిల్ తోటను తీసివేసి రోడ్డు నిర్మించడం అంటే పేదలకు అన్యాయం చేయడమేనన్నారు. ఈ నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిరణ్, బాలు పాల్గొన్నారు.

నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సర్వస్వం త్యాగం చేసిన నిర్వాసితులు ఇప్పటికీ తీవ్ర సమస్యలతో సతమతమవుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండలంలోని చల్లవారిగూడెంలోని పునరావాస కాలనీలో సిపిఎం బృందం పర్యటించింది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ పోలవరం పేరులో వరం ఉన్నా త్యాగం చేసిన వారికి శాపంలా మారిందన్నారు. వరదల సమయంలో సాయం కోరి వస్తే ఇప్పటికి పరిహారం, వరద సాయం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. నిర్వాసితులకు ఇక్కడ పనుల్లేక పస్తులుంటున్నారని వాపోయారు. ఐదు గ్రామాలకు ఒక్కటే మంచినీటి ట్యాంక్ ఉందని తెలిపారు. శ్మశానవాటిక లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సౌర విద్యుత్ ఉన్నా వీధి దీపాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కరెంట్ బిల్లులు సంవత్సరం వరకు కట్టనవసరం లేదని ప్రచారం చేస్తూనే వేల రూపాయల్లో బిల్లులు ఇవ్వడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నేతలు తెల్లం రామకృష్ణ, మానుకొండ జీవరత్నం, గుడెల్లి వెంకట్రావు, తెల్లం దుర్గారావు, వై.నాగేంద్రరావు, కారం భాస్కర్, పోలోజు నాగేశ్వరరావు, ఎ.ప్రభాకరరావు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులతో మాట్లాడుతున్న సిపిఎం నేతలు



వినతిని అందిస్తున్న నాయకులు

రైస్‌మిల్లర్ల దోపిడీ దారుణం : ఎపి రైతుసంఘం

ప్రజాశక్తి - నూజివీడు

ఆరుగాలం కష్టించి వరి పండించిన రైతులను రైస్ మిల్లర్లు దోచుకుంటున్నారని, ధాన్యం సేకరణ సమయంలో కొత్త నిబంధనలతో వారిని ఇబ్బందులకు గురిచేస్తూ కష్టాన్ని కాజేస్తున్నారని ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నరసింహ విమర్శించారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో మిల్లర్ల దోపిడీ అరికట్టాలంటూ రైతులు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రకు వినతిని అందజేశారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో విలేకరులతో నరసింహ మాట్లాడారు. ఇ-క్రాప్‌లో నమోదైన పంట మరొకటంటూ మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రైతుభరోసా కేంద్రాల్లో తేమ శాతాన్ని పరిశీలించిన తర్వాత మరోసారి పరిశీలించకూడదనే నిబంధన ఉన్నప్పటికీ, దాన్ని ఉల్లంఘిస్తూ ధాన్యంలో తేమ శాతం అధికంగా ఉందనే సాకుతో మిల్లర్లు ధరను బాగా తగ్గిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు ప్రాంతాలకు దగ్గరలో అధికారులు వే బ్రిడ్జిలను ఏర్పాటు చేసి రైతులకు రవాణా భారాన్ని తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు అమ్మిన పంటకు డబ్బులు త్వరగా జమయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలని సబ్‌కలెక్టర్‌ను కోరారు. వినతిపత్రం అందించిన వారిలో రైతుసంఘం మండల కార్యదర్శి బి.రాంబాబు, పాపారావు పాల్గొన్నారు.

రికార్డులు తనిఖీ చేస్తున్న సరోజ

నూజివీడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తనిఖీలు

ప్రజాశక్తి - నూజివీడు

పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ జాయింట్ ఐజి తిమ్మాపురం సరోజ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఓ సాధారణ మహిళగా కార్యాలయంలోకి వచ్చిన ఆమె విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పలువురు రైతులు ఇచ్చిన ఫిర్యాదుతో ఈ తనిఖీలు చేపట్టామన్నారు. భారీస్థాయిలో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు అందాయన్నారు. అలాగే ఇక్కడ సిబ్బంది కొరత ఉందని, త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. కార్యాలయ రికార్డులను తనిఖీ చేసి నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామని ఆమె చెప్పారు.

విఆర్‌ఒలపై పనిభారం తగ్గించాలని వినతి

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

విఆర్‌ఒలపై పని భారం తగ్గించాలని కోరుతూ మండల రెవెన్యూ అధికారులు తహాశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఒల సంఘం అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు, కె.హరి, ఎం.సురేష్, పోతురాజు, ఆశా, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

కష్టపడితేనే ఉన్నత శిఖరాలకు

ప్రజాశక్తి - చింతలపూడి

యువత కష్టపడితేనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని చింతలపూడి సిఐ మల్లేశ్వరావు అన్నారు. పట్టణంలో అంబేద్కర్స్ ఇండియా మిషన్ అధ్వర్యంలో అడిషనల్ డిజిపి పివి.సునీల్‌కుమార్ ఆదేశాలు మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాలలో ఎస్‌ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగం సాధించాలంటే కృషి, పట్టుదల ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్ రాష్ట్ర నాయకులు రాజేంద్ర, జిల్లా నాయకులు కాకర్ల సత్యం, మండల నాయకులు బుచ్చిబాబు, జి.రాజు, ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.

23న జాబ్ మేళా

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సిడాప్ జిల్లా కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 23న స్థానిక జెడ్‌పి హైస్కూల్లో మెగా ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ కందుల వాణి తెలిపారు. ఈ మేరకు కరపత్రాలను మంగళవారం విడుదల చేశారు. 14 సంస్థల్లో వెయ్యి ఉద్యోగాల భర్తీకి ఈ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పదో తరగతి నుండి ఇంజినీరింగ్ వరకూ చదివిన 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగిన వారు హాజరు కావాలని తెలియజేశారు.

నాటుసారా నియంత్రణకు ప్రత్యేక నిఘా : ఎస్‌పి

ప్రజాశక్తి - చింతలపూడి

నాటు సారాపై ప్రత్యేక నిఘా పెట్టామని జిల్లా ఎస్‌పి రాహుల్ దేవ్‌శర్మ అన్నారు. చింతలపూడి పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీలో భాగంగా మంగళవారం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఐ మల్లేశ్వరరావు, ఎస్‌ఐ హరికృష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌పి

మహాసభ విశిష్టత తెలిపేలా ప్రచారం

సిఐటియు పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్

ప్రజాశక్తి - భీమవరం

భీమవరంలో జనవరి 2, 3, 4 తేదీల్లో జరిగే సిఐటియు 16 రాష్ట్ర మహాసభ విశిష్టత ప్రతి కార్మికునికి తెలిసేలా ప్రచారం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్ పిలుపునిచ్చారు. పట్టణంలో సిఐటియు రాష్ట్ర మహాసభ జయప్రదం కోరుతూ వీధివీధినా మంగళవారం ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు అధ్యక్షత వహించగా గోపాలన్ మాట్లాడుతూ జనవరి రెండో తేదీన వేలాదిమందితో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. మహాసభ జయప్రదానికి జిల్లా కేంద్రంలో అన్ని తరగతుల్లో ప్రతి కార్మికుని వద్దకు ప్రచారం చేస్తున్నామన్నారు. ఈ మహాసభకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు వెయ్యి మంది నాయకులు ప్రతినిధులుగా హాజరవుతారన్నారు. మహాసభను జయప్రదం చేయాలని ప్రజానీకానికి పిలుపునిచ్చారు. పట్టణంలో ఇంటింటికీ ప్రచారం, మాస్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ పౌర సమాఖ్య జిల్లా కన్వీనర్ ఎం.వైకుంఠరావు, సిఐటియు నాయకులు ఎస్.శిరీష్‌కుమార్, కె.కృష్ణ, డి.నాగు, నాగరాజు, కోదండం, డి.శ్రీరాములు, సాంబ పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న నేతలు

ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రామిక మహిళ పశ్చిమ జిల్లా కార్యదర్శి కల్యాణి

కోలాటంలో శిక్షణ పొందుతున్న మహిళలు

ప్రజాశక్తి - భీమవరం

సిఐటియు రాష్ట్ర మహాసభ అందరినీ ఆకట్టుకునేలా శ్రామిక మహిళ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు శ్రామిక మహిళ (సిఐటియు) జిల్లా కార్యదర్శి డి.కళ్యాణి తెలిపారు. సిఐటియు 16వ రాష్ట్ర మహాసభలు భీమవరంలో నిర్వహిస్తున్న నేపథ్యంలో స్థానిక సిఐటియు కార్యాలయంలో శ్రామిక మహిళలతో కోలాట దళం శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.చైతన్యప్రసాద్, షేక్ వలీ శిక్షణ అందిస్తున్నారు. ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు, ఉద్యోగుల సమస్యలపై సిఐటియు అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. పనికి తగ్గ వేతన సాధన కోసం, కార్మిక చట్టాల పరిరక్షణ కోసం నిరంతరం ఉద్యమిస్తోందని తెలిపారు. సిఐటియు ఏర్పడిన 52 ఏళ్ల తర్వాత మొట్టమొదటిసారిగా పశ్చిమగోదావరి జిల్లాలో రాష్ట్ర మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళా కార్మికులతో కోలాటం ప్రదర్శిస్తున్నామని చెప్పారు. భీమవరంలో రెండు రోజులుగా కోలాటం శిక్షణ శిబిరాన్ని నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి.జ్యోతి, కోశాధికారి లారెన్స్‌కుమారి, జిల్లా నాయకులు బేగం, లక్ష్మి, విజయలక్ష్మి, శ్రీ వర్ధిని, వరలక్ష్మి, పూర్ణ, సత్య, పద్మ, పార్వతి, వరలక్ష్మి పాల్గొన్నారు.

ఇంధన పరిరక్షణ అందరి బాధ్యత

ఇంధన పొదుపు వారోత్సవాల ముగింపులో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ప్రజాశక్తి - ఏలూరు

ఇంధన పరిరక్షణ అందరి బాధ్యత కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో ఈనెల 14 నుంచి 20 తేదీ వరకు నిర్వహించిన జాతీయ ఇందన పొదుపు వారోత్సవాల సందర్భంగా ఇందన పొదుపు ఆవశ్యకతపై నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు పతకాలు, జ్ఞాపికలను కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో ఎపిఇపిడిసిఎల్ ఎస్‌ఇ పి.సాల్మన్ రాజు, ట్రాన్స్ కో ఎస్‌ఇ విజయకుమార్, ఇఇ టి.శశిధర్, ఎం.ఝాన్సీ, డిప్యూటీ ఇఇలు, ఎఇలు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ఎంఎల్‌ఎ ఎలిజా కారుకు తప్పిన పెనుప్రమాదం

పలువురు నేతల పరామర్శ

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలిజా ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. మంగళవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో కుటుంబ సభ్యులతో హైదరాబాదు నుండి జంగారెడ్డిగూడెం వస్తుండగా కామవరపుకోట మండలం ఆడమిల్లి వద్ద కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అందరూ సురక్షితంగా బయటపడ్డారు. ఆడమిల్లి గ్రామం వద్ద కారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఆ సమయంలో కారులోని ఎయిర్ బెలూన్లు ఓపెన్ కావడం, విద్యుత్ లేకపోవడంతో కారులో ఉన్న వారందరూ సురక్షితం బయటపడ్డారు. ప్రమాద సమయంలో కారులో ఎమ్మెల్యేతో పాటు ఆయన భార్య ఝాన్సీ, పెద్ద కుమారుడు సందీప్, గన్‌మెన్, డ్రైవర్ ఉన్నారు. చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలిజా కారు ప్రమాదానికి గురికావడంపై స్థానిక ఎంపిపి కొదమ జ్యోతి ఆందోళనకు గురయ్యారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎలిజాను కలిసి క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం ఆమె మాట్లాడుతూ సోషల్ మీడియాలో ఎలిజా కారు ప్రమాద వార్త తెలిసి తీవ్ర ఆందోళన గురైనట్లు తెలిపారు. ప్రజల ఆశీస్సుల వల్లే ఎమ్మెల్యే, ఆయన సభ్యులు క్షేమంగా ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే జెడ్‌పిటిసి సభ్యులు పోల్నాటి బాబ్జీ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎలిజా ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైన విధానం ఆందోళన కలిగించినప్పటికీ ఎవరికీ గాయాలు అవ్వకుండా బయట పడటం అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు వామిశెట్టి హరిబాబు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజల అభిమానం, వారి దీవెనలతోనే కారు ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడ్డామని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలిజా తెలిపారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎలిజా విలేకరులతో మాట్లాడారు. కారు ప్రమాద వివరాలు వెల్లడించారు. హైదరాబాద్ నుండి ఎమ్మెల్యే తన కుటుంబ సభ్యులతో కలిసి జంగారెడ్డిగూడెం కారులో బయలుదేరారు. మంగళవారం తెల్లవారుజామున కామవరపుకోట మండలం ఆడమిల్లి వద్ద కారు అదుపుతప్పి కుడివైపు మార్జిన్‌లో ఉన్న విద్యుత్ స్తంభాలను ఢీ కొట్టిందని తెలిపారు. ఈ ప్రమాదంలో కారులో ఉన్న బెలూన్లు తెరుచుకోవడంతో ఎమ్మెల్యే ఎలిజా, కుటుంబ సభ్యులు, డ్రైవర్‌కు చిన్న గాయం కూడా లేకుండ క్షేమంగా భయటపడ్డామని తెలిపారు. కారు ప్రమాద ఘటన ప్రాంతం నుండి మరొక కార్లో కుటుంబ సభ్యులతో సహా జంగారెడ్డిగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నామని తెలిపారు. తనను అభిమానించే నియోజకవర్గ ప్రజలందరూ ఆందోళన పడొద్దని తెలిపారు. ప్రమాదవార్త తెలుసుకున్న అనేక మంది వైసిపి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు జంగారెడ్డిగూడెం క్యాంప్ కార్యాలయానికి తరలివచ్చారు. ఎలిజాతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు.



ఎంఎల్‌ఎను పరామర్శిస్తున్న నేతలు

అంగన్‌వాడీ సహాయక పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - ఉంగుటూరు

మండలంలో నాలుగు అంగన్వాడీ కేంద్రాల్లో హెల్పర్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ అయిందని నల్లజర్ల సిడిపిఒ స్వరాజ్యలక్ష్మి మంగళవారం ప్రకటనలో తెలిపారు. కాగుపాడు, ఉంగుటూరు-2, వెల్లమిల్లి-2, నాచుగుంట ఈ నాలుగు కేంద్రాల్లో అంగన్వాడీ సహాయకుల కోసం ఈనెల 26లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వయోపరిమితి 21 నుంచి 30 సంవత్సరాల్లోపు ఉండి పదో తరగతి విద్యార్హత కలిగిన మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

26న సిపిఐ వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి - చింతలపూడి

ఈ నెల 26వ తేదీన సిపిఐ 98వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మనవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామ సిపిఐ జనరల్ బాడీ సమావేశం జంగా రామచంద్ర రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కృష్ణచైతన్య మాట్లాడారు. సిపిఐ కార్యకర్తలు తమఇళ్లపైన సిపిఐ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి తొర్లపాటి బాబు, సిపిఐ గ్రామ సహాయ కార్యదర్శి మాధవరావు, ఆరేపల్లి సుబ్బారావు, నారప వెంకటేశ్వరావు, వనం కృష్ణ పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న అధికారులు

'జగనన్న పచ్చతోరణం'తో పర్యావరణ పరిరక్షణ

ప్రజాశక్తి - చింతలపూడి

పర్యావరణ పరిరక్షణకు 'జగనన్న పచ్చతోరణం' ఎంతగానో దోహదపడుతుందని ఎఎంసి వైస్‌ఛైర్మన్ జగ్గవరపు జానకీరెడ్డి, ఎంపిపి రాంబాబు, జెడ్‌పిటిసి సభ్యులు మోలుగుమాటి నీరజాసుధాకర్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫారెస్ట్ అధికారి సురేష్ అధ్వర్యంలో జగనన్న పచ్చతోరణం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ చెట్లను సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బిఒ వెంకటేశ్వరావు, భవాని, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయంలో కోలాటం వేస్తున్న మహిళలు

మద్ది ఒక్కరోజు ఆదాయం రూ.1.35 లక్షలు

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

మండలంలోని గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయానికి ఒక్కరోజు రూ.1,35,923 ఆదాయం సమకూరిందని అలయ ఇఒ ఎ.కొండలరావు తెలిపారు. మంగళవారం ఆలయానికి అధిక సంఖ్యలో యాత్రికులు తరలివచ్చారని తెలిపారు. అలాగే ఏలూరుకు చెందిన కోఠి రాజామణి, వెంకుభాయి, రమామణి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి రూ.25 వేలు విరాళం అందించారని తెలిపారు. అలాగే వెయ్యి మంది యాత్రికులకు అన్నదానం చేశామన్నారు. ఊనగట్లకు చెందిన శ్రీమోహనకృష్ణ కోలాట భజన మండలి వారిచే నిర్వహించిన కోలాట నృత్యం పలువురిని ఆకట్టుకుందని తెలిపారు.

సిమెంట్ బల్లలు అందజేత

జంగారెడ్డిగూడేనికి చెందిన శ్రీమద్ది ఆంజనేయ మ్యాక్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో యాత్రికుల సౌకర్యార్థం సాయిచంద్ర జ్యూయలర్స్ వారు ఆలయం వద్ద ఆరు సిమెంట్ బల్లలను ఏర్పాటు చేశారు. ఆలయానికి వచ్చిన యాత్రికులకు అసౌకర్యం కలగకుండా ఆలయ ధర్మకర్తలు మల్నీడి మోహనకృష్ణ (బాబీ), కర్పూరం రవి, పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు పర్యవేక్షణలో ఏర్పాట్లు పర్యవేక్షించారని తెలిపారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షురాలు సరితా విజయభాస్కర్ రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు పాల్గొన్నారు.

27న పిఎంపి అసోసియేషన్ 60 వసంతాల వేడుక

ప్రజాశక్తి - గణపవరం

ఈ నెల 27న తాడేపల్లిగూడెంలో జరిగే పిఎంపి అసోసియేషన్ 60 వసంతాల వేడుకలను జయప్రదం చేయాలని పిఎంపి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.జయసూర్య అన్నారు. మంగళవారం పిఎంపి అసోసియేషన్ యూనియన్, తాడేపల్లిగూడెం ఆసుపత్రి సంయుక్తంగా నిర్వహించిన ఎముకలు, కీళ్లు, వెన్నెముక వ్యాధులపై జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడారు. సరిపల్లి లయన్స్ క్లబ్ భవనంలో జరిగిన ఈ సదస్సుకు అసోసియేషన్ అధ్యక్షులు పి.సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న యూనియన్ ఆసుపత్రి వైద్యులు టి.కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ ఎముకలు, వెన్నుముక, కీళ్లకు సంబంధించిన వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు కె.అప్పారావు, మస్తాన్ వలి పాల్గొన్నారు.



ప్రజలకు పథకాలు వివరిస్తున్న డిఎన్ఆర్

వైసిపికి పెరిగిన ప్రజల ఆదరణ : డిఎన్ఆర్

ప్రజాశక్తి - ముదినేపల్లి

గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని కైకలూరు ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని అల్లూరు సచివాలయ పరిధిలోని ములకలపల్లిలో మంగళవారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ, జెడ్‌పిటిసి సభ్యులు ఈడే వెంకటేశ్వరమ్మ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపిపిలు సిహెచ్.సునీత, రాచూరి రాధా, వైసిపి మండల అధ్యక్షులు మోట్రు ఏసుబాబు, సర్పంచి నువ్వుల కోటేశ్వరరావు, వైసిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిమ్మగడ్డ భిక్షాలు పాల్గొన్నారు.

నేడు సచివాలయ భవనాలు ప్రారంభం

ప్రజాశక్తి - ముదినేపల్లి

సిఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా పెయ్యేరు సచివాలయ నూతన భవనం, రైతు భరోసా కేంద్రం నూతన భవనాలను ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు బుధవారం ప్రారంభిస్తారని వైసిపి మండల కన్వీనర్ ఎం.ఏసుబాబు మంగళవారం తెలిపారు. ఆనంతరం మండలంలోని పెదగొన్నూరులో గ్రామ సచివాలయ నూతన భవనం ప్రారంభోత్సవంలో పాల్గొంటారన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

వికలాంగులకు విశేష సేవలు

ప్రజాశక్తి - ఏలూరు

వికలాంగులకు అండగా ఉంటామని గుడ్ సమరిటన్ కేన్సర్ ఆసుపత్రి డైరెక్టర్ ఫాదర్ వర్గీస్ అన్నారు. ఈ సందర్భంగా స్థానిక కలెక్టరేట్‌లోని వికలాంగుల పునరావాస కేంద్రం నిర్వహిస్తున్న సేవలపై అవగాహన సదస్సు గుడ్ సమరిటన్ ఆసుపత్రి ఆధ్వర్యాన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మాట్లాడుతూ జిల్లా వికలాంగుల పునరావాస కేంద్రం ద్వారా అనేక సేవలందిస్తున్నామన్నారు. ముఖ్యంగా కృత్రిమ అవయవాలు (ఆర్టిఫిషియల్ లిమ్స్/క్యాలిపర్స్) స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, మానసిక వికలాంగులకు కౌన్సెలింగ్ వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి మాట్లాడుతూ ఈ కేంద్రం ద్వారా 250 మందికి కృత్రిమ అవయవాలు అందించామన్నారు. లాగే స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, మానసిక వికలాంగులకు కౌన్సెలింగ్ వంటి సేవలు నిత్యం అందిస్తున్నామని, వీటితో పాటు యుడిఐడి కార్డులు, వికలాంగులకు అవసరమైన ఉపకరణాలకు ఆన్‌లైన్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, వికలాంగుల పునరావాస కేంద్రం సిబ్బంది రాజ్ కుమార్, ఆడియోలజిస్ట్ సుందర్, ఫిజియోథెరపిస్ట్ రాంబాబు, మొబిలిటీ ట్రైనర్ కంబయ్య, అకౌంటెంట్ నాగరాజు పాల్గొన్నారు.

నేడు వల్లంపట్లలో 'గడపగడపకూ మనప్రభుత్వం'

ప్రజాశక్తి - టి.నరసాపురం

మండలంలోని వల్లంపట్ల సచివాలయ పరిధిలో ఈనెల 21వ తేదీన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ ఎన్‌టి.స్వామి తెలిపారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలవరం ఎంఎల్ఎ తెల్లం బాలరాజు ఆధ్వర్యంలో సిఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేస్తారన్నారు. అలాగే రక్త దాన శిబిరాలు, సచివాలయ సిబ్బందికి ఆటల పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అధికారులు ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొనాలని ఆయన కోరారు.

వాలంటీరుపై తప్పుడు ఫిర్యాదు

ప్రజాశక్తి - ముసునూరు

స్థానిక సచివాలయ వాలంటీరు జి.ఆంజనేయులుపై వచ్చిన ఫిర్యాదులు అవాస్తవమని ఉన్నతాధికారులు తేల్చారు. వివరాలిలా ఉన్నాయి. ఈ నెల 12వ తేదీన వాలంటీరుపై గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. ఆ వాలంటీరు క్లస్టర్‌లోని ఓ మహిళతో తెల్లకాగితంపై సంతకం చేయించుకుని దానిపై వాలంటీరు పనితీరు సరిగా లేదంటూ ఫిర్యాదు చేశాడు. దీనిపై స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో జిఎస్‌డబ్ల్యూఎఫ్‌టిఒ నరేష్, ఎంపిడిఒ బసవరాజు అచ్యుత సత్యనారాయణ మంగళవారం విచారణ చేపట్టారు. సంతకం చేసిన మహిళను పిలిపించి విచారించగా ఆ సంతకం తనదేనని, కానీ తనకు చేయూత పథకం అందిస్తానని చెప్పి సంతకం చేయించుకున్నారని చెప్పడంతో ఆ ఫిర్యాదును కొట్టివేశారు. వాలంటీరుపై వ్యక్తిగత కక్షతో ఇదంతా చేశారని విచారణలో వెల్లడికావడంతో తప్పుడు ఫిర్యాదుగా నమోదు చేసి, ఆ వాలంటీరు ఎలాంటి తప్పులూ చేయలేదని అధికారులు స్పష్టం చేశారు.

విధుల్లోకి హెల్త్ మెడికల్ ఫ్యామిలీ వెల్ఫేర్ సిబ్బంది

ప్రజాశక్తి - గణపవరం

స్థానిక పిహెచ్‌సి పరిధిలోని గణపవరం, కొమ్మర, వల్లూరు, అర్ధవరం, కొత్తపల్లి గ్రామ సచివాలయాల హెల్త్ మెడికల్ ఫ్యామిలీ వెల్ఫేర్ సిబ్బంది విధుల్లో చేరినట్లు పిహెచ్‌సి వైద్యులు పి.సంతోష్‌నాయుడు మంగళవారం చెప్పారు. ప్రతీ సచివాలయంలో ఫ్యామిలి ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమంలో వీరు సేవలందిస్తారని చెప్పారు. అలాగే ఐపివి థర్డ్ వ్యాక్సిన్‌పై ఆరోగ్య సహాయకులకు, ఆశ వర్కర్లకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. జనవరి 21వ తేదీన నుండి ఈ వ్యాక్సిన్ పిల్లలకు వేస్తామని తెలిపారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని ఆగిరిపల్లి జెడ్‌పిటిసి సభ్యులు పి.వీరబాబు అన్నారు. ఆగిరిపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గోళ్ల అనూష, ఆగిరిపల్లి సర్పంచి చవటపల్లి లక్ష్మీవిక్టర్‌బాబు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న నాయకులు

శ్మశాన భూమికి రక్షణ కల్పించాలని వినతి

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

మండలంలోని ముప్పినవారిగూడెంలో షెడ్యూల్డ్ కులం మాల సామాజిక తరగతికి చెందిన 70 సెంట్లు శ్మశాన భూమికి రక్షణ కల్పించాలని కోరుతూ డిప్యూటీ తహశీల్దార్‌కు మంగళవారం గ్రామస్తులు వినతిని అందించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు పనుల్లో నాణ్యతా లోపాలు

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

నాణ్యత లేకుండా చేపడుతున్న మరమ్మతు పనులు

కొయ్యలగూడెం-కన్నాపురం గ్రామాల మధ్య నిర్మిస్తున్న ప్రధాన రహదారి మరమ్మతు పనుల్లో నాణ్యతలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏడు కిలోమీటర్ల మేర రూ.15 లక్షలతో ఇటీవల మరమ్మతు పనులు చేపట్టారు. అయితే గోతులున్న ప్రదేశాల్లో, రహదారి పాడైన ప్రాంతాల్లో మరమ్మతు పనులు చేసే సమయంలో పాటించాల్సిన నాణ్యతా ప్రమాణాలు పాటించడం కలేదు. గొయ్యి ఉన్న ప్రదేశంలో లేదా రహదారి దెబ్బతిన్న ప్రదేశంలో త్రిభుజాకారం, చతురస్ర, దీర్ఘ చతురస్ర ఆకారాల్లో కటింగ్ చేసి అందులో ఉన్న మట్టిని పూర్తిగా తొలగించి తారును పోయాల్సి ఉంది. ఆ తర్వాత మెటల్ చిప్స్ గోతిలో వేసి బుల్డోజర్ ద్వారా చదును చేసి అనంతరం మరొకమారు తారుపోసి బుల్డోజర్‌తో క్రమబద్ధీకరించాల్సి ఉంది. అయితే ఇవేమీ పాటించకుండా కేవలం మెటల్ చిప్స్ వేసి పైన తారును పోసి మమ అనిపిస్తున్నారు. రహదారి అభివృద్ధి కోసం ఎన్నో ఆందోళనలు చేశామని ఈ దశలో రోడ్డు నిర్మాణానికి తూట్లుపరిచే విధంగా పనులు చేయడంపై ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఆర్అండ్‌బి డిఇ హరికృష్ణను వివరణ కోరగా విచారణ చేస్తామని, నాణ్యత ప్రమాణాలతో మరమ్మతులు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వైసిపి వైఫల్యాలను ఎండగట్టాలి : టిడిపి

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

జంగారెడ్డిగూడెంలో..

వైసిపి వైఫల్యాలను ఎండగడుతూ ప్రతీగ్రామంలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' నినాదం వినిపించాలని టిడిపి మండల అధ్యక్షులు సాయల సత్యనారాయణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలోని పంగిడిగూడెంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు లింగాల సత్యనారాయణ అధ్యక్షతన ఇదేంఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమం సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ అరాచకాలు, అన్యాయాలను ప్రజలకు వివరిస్తున్నామన్నారు. ప్రతీ గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు కలిసి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు లింగాల సత్యనారాయణ, అందుగుల మోహనరావు, పాతూరి అంబేద్కర్, మండల మాజీ అధ్యక్షులు ముళ్లపూడి శ్రీనివాస్, మాజీ సర్పంచి ఘంటా రామారావు, ముమ్మడి మాణిక్యం, మొక్కపాటి నాగ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : స్థానిక బిసి కాలనీలో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ మంత్రి కెఎస్.జవహర్, నియోజకవర్గ టిడిపి కన్వీనర్ బొరగం శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్యామ్ చంద్రశేషు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ పాలనలో ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ టౌన్ అధ్యక్షులు జ్యేష్ఠ రామకృష్ణ, టౌన్ సెక్రటరీ పూలపల్లి వెంకట్రావు పాల్గొన్నారు.



కొయ్యలగూడెంలో..

శాటిలైట్ న్యూస్ ఛానల్స్ స్టాఫ్ రిపోర్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఆలపాటి

ప్రజాశక్తి - ఏలూరు

సాటిలైట్ న్యూస్ ఛానల్స్ స్టాఫ్ రిపోర్ట్స్ అసోసియేషన్ నాలుగో వార్షికోత్సవం స్థానిక సిఆర్‌రెడ్డి కళాశాల ఆడిటోరియంలో వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అప్పలభక్తుల భార్గవ్ నూతన కమిటీని ప్రకటించారు. నూతన అధ్యక్షులుగా ఆలపాటి మురళీ, ప్రధాన కార్యదర్శిగా నిడదవోలు భానుప్రసాద్, కోశాధికారిగా సీనియర్ జర్నలిస్ట్ బండికట్ల రవికుమార్ ఎన్నికయ్యారు. ఆర్గనైజింగ్ సెక్రటరీగా సీనియర్ జర్నలిస్ట్ కొండమీద శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీగా పోలవరపు మల్లికార్జున్, ఉపాధ్యక్షులుగా కడవకొల్లు శివసాగర్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా చేకూరి రాంబాబు, కోట దుర్గాప్రసాద్ ఎన్నికయ్యారు. నూతన కమిటీని ఎంఎల్ఎ ఆళ్ల నాని అభినందించారు. ఈ వేడుకల్లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి సాటిలైట్ ఛానల్స్ ప్రతినిధులు, జిల్లా కెమెరామెన్‌లు, టౌన్ రిపోర్టర్లు, వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. శాటిలైట్ ఛానల్స్ స్టాఫ్ రిపోర్టర్స్ అసోసియేషన్ గౌరవ సభ్యులు గంగాధర్ ప్రసాద్, రాంబాబు, పుండరీకాక్షుడు, వీరబ్రహ్మం పాల్గొన్నారు.

27న మున్సిపల్ వర్కర్స్ ఏలూరు నగర మహాసభ

ఏలూరు టౌన్: ఈ నెల 27న ఏలూరులో జరగనున్న ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఏలూరు నగర మహాసభను జయప్రదం చేయాలని ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భజంత్రీ శ్రీనివాస్ కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఏలూరు కార్పొరేషన్ పరిధిలోని వంగాయగూడెం ఆరో సర్కిల్, మున్సిపల్ కార్యాలయం 17వ సర్కిల్ మలేరియా విభాగం, తదితర ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్షులు కసింకోట నాగేంద్ర, బంగారు దుర్గాప్రసాద్, అంతరాజు కిరణ్, బంగారు లక్ష్మీనారాయణ, పేడారి వంశీ, కిలారి వెంకన్న, లావేటి రంగ, దొడ్డిగర్ల చందు, బంగారు గణేష్, బండి కిరణ్, బట్టు రంగా, జనపరెడ్డి మహేష్, భాస్కరరావు, జానకిరామ్ పాల్గొన్నారు.

పేకాట, కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

సంక్రాంతి ముసుగులో కోడి పందేలు, పేకాట శిబిరాలు ఏర్పాటుపై మహిళా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఎన్.చంటిబాబు అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని మహిళా పోలీసులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రతల దృష్ట్యా కోడిపందేలు, పేకాట నిర్వహించే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ నాయక్, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

5, 6 తేదీల్లో వాహనాల ఇ-వేలం

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని కాలపరిమితి దాటిన 29 వాహనాలను ఇ-కొనుగోలు పోర్టల్ ద్వారా ఇ-వేలం నిర్వహిస్తున్నామని డిఎంహెచ్ఒ బి.రవి ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం వాహనాలను రెండు సమూహాలుగా విభజించి, వచ్చేనెల ఐదు, ఆరు తేదీల్లో వేలంపాటలు నిర్వహిస్తారని తెలిపారు.

తపన ఫౌండేషన్ ద్వారా విశేష సేవలు

ప్రజాశక్తి - చింతలపూడి

తపన ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ ఛైర్మన్ గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. పట్టణంలోని జనసేన మండల అధ్యక్షులు చీదరాల మధుబాబుని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఫౌండేషన్ సేవలను వివరించారు.

జగన్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన ప్రతినిధులు

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

స్థానిక మున్సిపల్ కార్యాలయ ప్రాంగణం పచ్చని మొక్కలతో ఆహ్లాదంగా తయారు చేయాలని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలిజా అధికారులకు సూచించారు. అన్నారు. బుధవారం జరిగే సిఎం జగన్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా మంగళవారం మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఛైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అధ్యక్షతన మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ పుట్టినరోజు వేడుకలను అభిమానులు, పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ పి.భవానిప్రసాద్, వైస్ ఛైర్‌పర్సన్ వాసవిరత్నం, ముప్పిడి వీరాంజనేయులు, కౌన్సిల్ సభ్యులు, అటవీ శాఖ అధికారి లలితకుమారి పాల్గొన్నారు.

బుట్టాయగూడెం: 21న సిఎం జగన్ పుట్టినరోజును పురస్కరించుకుని మంగళవారం దుద్దుకూరు ప్రాథమిక పాఠశాలలో ఎంఎల్ఎ తెల్లం బాలరాజు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, వైసిపి నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కైకలూరు రూరల్: మానవ మనుగడలో వృక్షాల పాత్ర కీలకమని, వాటిని పరిరక్షించాలని ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు అన్నారు. సిఎం జగన్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో జగనన్న గ్రీన్ విలేజ్‌లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అడివి వెంకటకృష్ణ మోహన్, సర్పంచి నవరత్న కుమారి, అటవీశాఖ రేంజర్ కుమార్, ఉప రేంజర్ విజయ్ ప్రకాష్ పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజ శ్రీ తాడేపల్లిగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EA 357/2019 in EP 96/2012 in OS No.653/2002

బిట్వీన్ :
మార్నీడి సత్యన్నారాయణ, తండ్రి : లేటు కృష్ణమూర్తి, 5వ వార్డు, తాడేపల్లిగూడెం, పశ్చిమగోదావరి జిల్లా ...పిటీషనరు/DHR
1.గూడా రామ చంద్ర రావు, తండ్రి : రాజారావు, 13వ వార్డు, శివాలయం వీధి, తాడేపల్లిగూడెం, ప॥గో॥జిల్లా Died
2 నుండి 5.... ...రెస్పాండెంట్/1st JDR
ప్రపోజెడ్ రెస్పాండెంట్స్/ప్రపోజ్‌డ్ JDRS
2. గూడా సావిత్రి, భర్త : లేటు రామచంద్ర రావు, 7వ వార్డు, పి & టి కాలనీ, తాడేపల్లిగూడెం.
3. గూడా శ్రీనివాసరావు, తండ్రి : రామచంద్రరావు, 7వ వార్డు, పి & టి కాలనీ, తాడేపల్లిగూడెం.
4. గూడా ఈశ్వర రావు, తండ్రి : లేటు రామచంద్రరావు, 7వ వార్డు, పి & టి కాలనీ, తాడేపల్లిగూడెం.
5. గూడా గంగ, తండ్రి : లేటు రామచంద్రరావు, 7వ వార్డు, పి & టి కాలనీ, తాడేపల్లిగూడెం...2 నుండి 5 రెస్పాండెంట్స్/2 నుండి 5 JDRS

పైన తెలియజేసిన మొదటి JDR గూడా రామచంద్రరావు గారు పైన ఉదహరించిన EP ప్రొసిడింగ్స్ పెండింగ్‌లో ఉండగా చనిపోయి నందున పైన తెలియజేసిన 2 నుండి 5 ప్రపోజ్‌డ్ JDRS సదరు రామచంద్రరావుకు లీగల్ వారసులు అయినందున మిమ్ములను EP లో 2 నుండి 5 JDRS పార్టీలుగా ఇంప్లీడ్ చేయమని పిటీషనరు కోరియున్నందున మీరు ది.28-12-2022 సం॥ తేదీన ఉదయం 10.30 గంటలకు పైన తెలియజేసిన వారి కోర్టులో మీరు గాని, మీ తరుపున ప్లీడర్‌గారి హాజరై ఆక్షేపణలు ఏమైనా ఉంటే తెలుపవలెను లేని పక్షంలో మీ పరోక్షంలో కోర్టు వారిచే పరిష్కరించబడును కావున తెలియజేయడమైనది.

ఇట్లు
పండూరి రామం
పిటీషనరు/DHR తరుపు న్యాయవాది
ఫోన్ నెం. 73820 83577

తాడేపల్లిగూడెం
తేది : 20-12-2022

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, TANUKU
O.S.568/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Tanuku ...Plaintiff
Vs
Metla Jayalakshmi another ...Defendants

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1.మెట్ల జయలక్ష్మి, W/o.రామమూర్తి, హిందువు, స్త్రీ, 53 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2.వేముల సూర్యవంశీధర, S/o.చంద్రశేఖర్, హిందువు, పురుషుడు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీకోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. ఏమనగా మీరు ది. 23-12-2022 తేదిన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను అట్లుకాని యెడల మీపై పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చుడమైనది.

N.Ravi Shankar
Advocate, Tanuku.

మహారాజశ్రీ రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కమ్ 2వ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్, ఏలూరు

ఒ.ఎస్.నెం.338/2020

బిట్వీన్ :
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బజారు బ్రాంచ్, ఏలూరు - వాది
గుమ్మడి లక్ష్మి వగైరా - ప్రతివాదులు

పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన శ్రీమతి ఆనమ్ ఉష, భర్త : ఆనమ్ వెంకటేశ్వరరావు, డోరు నెం. 7సి-9-12, 7వ డివిజన్, తూర్పువీధి, ఏలూరు-1 వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున పై కోర్టు వారు 2వ ప్రతివాది అయిన మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా దావా నోటీసులు అమలు జరుపుటకు ఆర్డరు వేసివున్నారు. పై దావా ది.5-1-2023 వ తేదీకి వాయిదా అయివున్నది. కావున మీరు ది.5-1-2023వ తేదీ ఉదయం గం.10-30 ని॥లకు పై కోర్టుకు హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేని యెడల దావా మీ పరోక్షమున విచారింపబడును.

కర్లపాలెపు కళ్యాణి,
వాది తరపు అడ్వకేట్, ఏలూరు

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, TANUKU
O.S.550/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Tanuku ...Plaintiff
Vs
Vemula Durga Malleswari another ...Defendants

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1.వేముల దుర్గా మల్లేశ్వరి, W/o.చంద్రశేఖర్, హిందువు, స్త్రీ, 58 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2.కొండేటి రాణి, W/o.వినోద్, హిందువు, స్త్రీ, 44 సం॥లు, డో.నెం.22-4-12, పాలకొల్లు.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీకోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. ఏమనగా మీరు ది. 22-12-2022 తేదిన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను అట్లుకాని యెడల మీపై పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చుడమైనది.

N.Ravi Shankar
Advocate, Tanuku.

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, TANUKU
O.S.370/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ...Plaintiff
Vs
Borra Subrahmanyam another ...Defendants

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1.బొర్రా సుబ్రహ్మణ్యం, S/o.మాధవరావు, హిందువు, పురుషుడు, 50 సం॥లు, BC Tank వీధి, పాలకొల్లు.
2.కట్టా మురళి, S/o.వెంకటేశ్వరరావు, హిందువు, పురుషుడు, 33 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీకోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. ఏమనగా మీరు ది. 22-12-2022 తేదిన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను అట్లుకాని యెడల మీపై పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చుడమైనది.

N.Ravi Shankar
Advocate, Tanuku.

ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి, భీమవరం వారి కోర్టులో
O.S.No.49/2017

Between
సామంతపూడి శ్రీదుర్గా ...వాది
VS
దాట్ల వెంకట నరసింహ రాజు మరియు వగైరాలు ...ప్రతివాదులు

3వ ప్రతివాది: దాట్ల ధనుష్ వర్మ, S/o లేట్: సాయి కిషోర్, డోరు నెం:2-27, వెంప, భీమవరం మండలం, ప.గో.జిల్లా.

పై నెంబరు గ్రంధంలో 3వ ప్రతివాది అయిన దాట్ల ధనుష్ వర్మ గారికి అనేక పర్యాయములు శ్రీయుత కోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను సమన్లు పంపినను అందుకొనక కాలయాపన చేయుచున్నారని, దానిపై శ్రీయుత కోర్టు వారు పేపరు ప్రకటనకు అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ది:29-12-2022 తేదికి వాయిదా అయివున్నది. కావున 3వ ప్రతివాది అయిన దాట్ల ధనుష్ వర్మ గారు ది: 29-12-2022 తేదీన ఉదయం 10:30 ని॥లకు తమ అభ్యంతరములు స్వయంగా గాని, తమ అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసుకోవలేను. లేని ఎడల సదరు గ్రంధమును 3వ ప్రతివాది అయిన దాట్ల ధనుష్ వర్మ గారి పరోక్షమున తీర్మానింపబడును అని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

అల్లూరి వెంకటేశ్వర రాజు,
ప్రాంతం: భీమవరం. అడ్వకేట్, భీమవరం,
తేది: 13-12-2022 వాది తరపు అడ్వకేట్

IN THE COURT OF THE SENIOR Civil Judge. BHIMAVARAM
IPNO 18/2016

Petitioner:-
NANDYALA SURYANARAYANA
Respondents:-
KARRI SRINIVASA SOMU PRAKASH REDDY & others
21st Respondent:-
NIMMALA BALA BHASKARA RAO, S/o VENKATA RATNAM, DOOR NO 10-23/1, GRANDHI VARI STREET, Near: ELEPHANT TEMPLE, VEERAVASARAM village, mandalam, W.G.Dist.

పై నెంబర్ I.P లో 21వ రెస్పాండెంటు కు నోటీసులు అనేక పరియాయములు శ్రీ కోర్టు వారి ద్వారాను,రిజిస్టర్ పోస్ట్ ద్వారాను పంపించినను సదరు 21వ రెస్పాండెంటు అందుకొని ఉండటం లేదు కాబట్టి సదరు 21వ రెస్పాండెంటుకు నోటీస్ అమలు నిమిత్తం ది.03-01-2023 తేదీకి వాయిదా అయి ఉన్నది సదరు తేదీ ఉదయం 10 గంటల 30 నిమిషములకు స్వయముగగాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై పై కోర్టు వారి ఎదుట మీ ఆక్షేపణలు తెలియ పరచుకొనవలెను. అట్లు హాజరు కానిచో మీ పరోక్షములో సదరు దావా తీర్మానించబడునని ఇందు మూలముగా మీకు తెలియజేయడమైనది.

భీమవరం
19-11-22
పిటిషనర్ తరుపు న్యాయవాది
DEGALA SRINIVASA RAO, B.Com.,B.L.,
ADVOCATE, GUNUPUDI. BHIMAVARAM
సెల్: 98482 12638